ఓ పాపా లాలి.... జన్మకే లాలి.... ప్రేమకే లాలి.... పాడనా తీయగ...

ఓ పాపా లాలి.... జన్మకే లాలి.... ప్రేమకే లాలి.... పాడనా... ఓ పాపా లాలి....

నా జోలలా లీలగా తాకాలని, గాలినే కోరనా జాలిగా...

నీ సవ్వడే సన్నగా ఉండాలని, కోరనా గుండెనే కోరిక...

కలలారని పసిపాప, తలవాల్చిన వొడిలో.. తడినీడలు పడనీకే ఈ దేవత గుడిలో...

చిరు చేపల కనుపాపలకిది నా మనవి...

ఓ పాపా లాలి.... జన్మకే లాలి.... ప్రేమకే లాలి.... పాడనా తీయగ... ఓ పాపా లాలి....

ఓ మేఘమా ఉరమకే ఈ పూటకి... గాలిలో తేలిపో వెళ్ళిపో...

ఓ కోయిల పాడవే నా పాటని... తీయని తేనెలే చల్లిపో...

ఇరు సందెలు కదలాడే యద ఊయల వడిలో, సెలయేరుల అల పాటె, వినిపించని గదిలో,

చలి ఎండకు సిరి వెన్నెల కిది నా మనవి...

ఓ పాపా లాలి.... జన్మకే లాలి.... ప్రేమకే లాలి.... పాడనా తీయగ...

ఓ పాపా లాలి.... జన్మకే లాలి.... ప్రేమకే లాలి.... పాడనా... ఓ పాపా లాలి....

www.telugulyrics.org